# రోడ్డు భద్రత అందరి బాధ్యత...

## ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్




2లో...


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 18 | జనవరి | 2025 ◆ పేజీలు : 6




2లో..

# గ్రామ కంఠాన్నే మింగిన...
# భూ బకాసురులు

యథేచ్ఛగా భూమి లక్షల్లో అమ్మకాలు

రెవెన్యూ శాఖకు తెలిసిన చర్యలు శూన్యం

రేగళ్ల ఉమ్మడి పంచాయతీలో వెలుగు చూసిన వైనం

పేరుకు మాత్రం పంచాయతీకి చెందిన గ్రామ కంఠం భూమి ఇది. ఆ భూమిని ఎవరు పట్టించుకుంటారు లే అనుకొని ఆ పంచాయతీలో నివసిస్తున్న గిరిజనేతరులు గుట్టు చప్పుడు కాకుండా గ్రామ కంఠాన్ని మింగేసారు. లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల ఉమ్మడి పంచాయతీలో ఉన్న సర్వే నెంబర్లు 159, 160 లలో ఉన్న ఎకరం పంచాయతీకి చెందిన గ్రామ కంఠం భూమిని కొందరు ప్రబుద్ధులు అమ్మేశారు.

◆ లక్ష్మీదేవిపల్లి, ప్రజాజ్యోతి



# వెనకబడ్డ పిల్లల విద్యలో ప్రత్యేక చొరవ చూపాలి..

## –స్పెషల్ ఆఫీసర్స్‌తో పీవో రాహుల్

*భద్రాచలం, జనవరి 17 (ప్రజాజ్యోతి ):*

గిరిజన పిల్లల చదువు అభివృద్ధి చెందాలంటే సొంత పిల్లలను ఎలా చదివించుకుంటారో గిరిజన పిల్లలను కూడా సొంత పిల్లల్లా భావించి పదవతరగతిలో వెనుకబడిన పిల్లలకు చక్కటి విద్య అందించేలా చొరవ చూపాలని స్పెషలాఫీసర్ లను భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల ప్రత్యేక అధికారులు, ఏటీడీవోలతో ఉపాధ్యాయులు విద్యార్థుల బోధనా తీరుపై, పది ఫలితాలపై తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ స్పెషలాఫీసర్లు చదువులో వెనుకబడిన పది విద్యార్థులను గుర్తించాలని, పాఠశాలల్లో హెచ్‌ఎంల పనితీరు మెరుగుపర్చుకునేలా చూడాలని మీరు పర్యవేక్షణకు వెళ్లే సమయంలో హెచ్‌ఎంలు చెప్పేది వినకుండా పిల్లల ప్రగతిని అడిగి తెలుసుకోవాలన్నారు. స్పెషలాఫీసర్లు వారానికి ఒకసారి వారి పరిధిలో

మిగతా 2లో...

# మ్యూజియం పనులను సత్వరమే పూర్తిచేయాలి

## ఐటీడీఏ పీవో రాహుల్

*భద్రాచలం, జనవరి 17 (ప్రజాజ్యోతి ):*



ట్రైబల్ మ్యూజియం పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఐటీడీఏ పీవో రాహుల్ ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ పిల్లలు ఆడుకునే క్రీడా పరికరాలు, మ్యూజియంలో అమర్చిన సోలార్ విద్యుత్ లైట్ల ఏర్పాట్లు చాలావరకు పూర్తయ్యాయని, పర్యాటకుల కోసం బోటింగ్ కు ఏర్పాటు చేయనున్న కుంట (కొలను)ను పరిశీలించి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. స్టాల్ ఏర్పాట్లు, గిరిజన వంటకాల తయారీ ప్రదేశాలు పరిశీలించి చుట్టుపక్కల చెత్తచెదారం తొలగించాలని పంచాయతీ ఈవోను ఆదేశించారు. మ్యూజియం చూసేందుకు వచ్చే పర్యాటకులుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉందన్నారు. ప్రస్తుతం మ్యూజియం సుందరీకరణ పనులు జరుగుతున్నందున మ్యూజియం ప్రదేశంలో క్రీడా పరికరాలు, ఇతర వస్తువులపై దృష్టి పెట్టాలన్నారు. ఏ వస్తువు దొంగతనానికి గురికాకుండా కాపలాకు ఏర్పాట్లు చేసి బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ , ట్రైబల్ ఈఈ చంద్రశేఖర్,

మిగతా 2లో...

# రోళ్ళపాడు ప్రాజెక్టు నియోజకవర్గానికి ప్రధానం

## –లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ఉపయోగంలోకి తీసుకొస్తాం

*ఇల్లందు, జనవరి 17, ప్రజాజ్యోతి:*



రోళ్ళపాడు ప్రాజెక్టు ఇల్లందు నియోజకవర్గానికి ప్రధానమని టిజిఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ఉపయోగంలోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి రోళ్ళపాడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని, అనంతరం ఆ స్కీమ్‌ను డైవర్ట్ చేయడంతో నియోజకవర్గ ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. నాటి ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గంలో ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రిని నిలదీయకుండా ప్రెస్ మీట్ లు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇల్లందు నియోజకవర్గం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పిన విషయం మరచిపోవద్దని సూచించారు. అభివృద్ధి, సంక్షేమంలో నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని 5 మండలాల రైతులకు అవసరమైన సాగునీటిని అందిస్తామని, అవసరమైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు, చెక్‌డ్యామ్‌లను నిర్మించి సాగు విస్తీర్ణాన్ని

మిగతా 2లో...

## రోళ్ళపాడు ప్రాజెక్టు నియోజకవర్గానికి ప్రధానం



(మొదటి పేజీ తరువాయి...)

పెంచుతామని తెలిపారు. రోళ్లపాడు, బయ్యారం పెద్దచెరువులలో నీటి లభ్యత ఎక్కువగా ఉందని, వర్షాకాలంలో ఆ చెరువులో నుండి మిగతా నీళ్లు సముద్రంలో కలవకుండా సద్వినియోగం అయ్యే విధంగా చూస్తామని తెలిపారు. వాగులపై అవసరం ఉన్న చోట చెక్ డ్యామ్ లను నిర్మిస్తామని, రైతులకు అవసరమైన ప్రతి పనిని ఇరిగేషన్ అధికారులు గుర్తించి వాటి పరిష్కార దిశగా పని చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి నెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు తగిన ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. వివిధ మండలాల నుండి వచ్చిన రైతులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో ప్రతి పనిని నోట్ చేసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెంటనే పంపాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి నీళ్లు ఇచ్చే విధంగా కృషి చేస్తానని, రైతులకు అవసరమైన ప్రతిచోట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లు, చెక్ డ్యామ్ లను నిర్మించడం జరుగుతుందన్నారు. గతంలో అటవీ భూములకు పట్టాలిచ్చి ఆ రైతులకు విద్యుత్, నీటి సౌకర్యాన్ని అందించలేదని, వారందరినీ కూడా ఆదుకుంటామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హాయంలో ప్రాజెక్టుల పేరుతో రూ. కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారే తప్ప ఎక్కడ రైతులను ఆదుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. అనంతరం టిజిఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ చారి, డిఇ, ఏఈలు, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ రాంబాబు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు, పిఎసిఎస్ చైర్మన్ లు మెట్ల కృష్ణ, దుర్గాప్రసాద్, మధుకర్ రెడ్డి, వీరభద్రం, హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, పులి సైదులు, మండల రాము, భార్గవ్, పూనెం సురేందర్, చిల్లా శ్రీనివాస్, పాయం కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యూజియం పనులను సత్వరమే పూర్తిచేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఎల్డీవో ఉదయ్ కుమార్ , ఏసీఎంవో రమణయ్య, డీఈ హరీష్, ఏపీవో పవర్ మునీర్పాషా, ఏడీఎంహెచ్ వో చైతన్య, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి పాల్గొన్నారు.

**రైతుభరోసాకు ఆధార్ అనుసంధానం అయ్యేలా చూడాలి: పీవో**

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులందరికీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతుభరోసా నిధులు వారి ఖాతాల్లో జమయ్యేలా ఆధార్ అనుసంధానం జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శుక్రవారం ఉదయం కమీషనరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ జరగ్గా ఈ సమాచారం ఏజెన్సీ మండలాల ఎంఈవో, ఏఈవో, ఏవోలతో ప్రగతిపై సమీక్షించారు. గిరిజన గ్రామాల్లో గిరిజన రైతులందరికీ ఆధార్ అనుసంధానం ప్రక్రియ రేపటిలోగా పూర్తికావాలని, ఏమైనా సమస్యలుంటే అధికారులు వెంటనే జిల్లా కలెక్టర్ లేదీ తన దృష్టికి తేవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 862, ఖమ్మం జిల్లాలో 312 మంది రైతుల ఆధార్ సీడింగ్ పెండింగ్లో ఉన్నాయన్నారు. దీనికి సంబంధిత అధికారులు మండలాల పరిధిలోని గ్రామాల్లో గిరిజన రైతులందరి ఆధార్ సీడింగ్ జనరేట్ చేసి దానికి సంబంధించి ప్రతిపాదనలు పంపాలని, ఏమైనా సమస్యలుంటే తనకు తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో డేవిడ్రాజ్, వివిధ మండలాల ఎంఈవో, ఏఈవో, ఏవోలు పాల్గొన్నారు.

# గ్రామ కంఠంన్నే మింగిన భూబకాసురులు

*లక్ష్మీదేవి పల్లి, జనవరి 17,(ప్రజాజ్యోతి):*

పేరుకు మాత్రం పంచాయతీకి చెందిన గ్రామ కంఠం భూమి ఇది. ఆ భూమిని ఎవరు పట్టించుకుంటారు లే అనుకొని ఆ పంచాయతీలో నివసిస్తున్న గిరిజనేతరులు గుట్టు చప్పుడు కాకుండా గ్రామ కంటాన్ని మింగేసారు. లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల ఉమ్మడి పంచాయతీలో ఉన్న సర్వే నెంబర్లు 159, 160 లలో ఉన్న ఎకరం పంచాయతీకి చెందిన గ్రామ కంఠం భూమిని కొందరు ప్రబుద్ధులు అమ్మేశారు. 40 కుంటలు ఉండాల్సిన గ్రామకంఠం భూమి ప్రస్తుతం ఆరు కుంటలే మిగిలి ఉంది. మిగతా 36 కుంటలు ప్రబుద్ధులు లక్షల రూపాయల విలువతో విక్రయాలు జరిపేశారు. గుట్టు చప్పుడు కాకుండా అమ్మిన గ్రామ కంఠం భూములో కొనుగోలు చేసుకున్నవారు గృహ నిర్మాణాలు సైతం చేపడుతున్నారు. ఈ తతంగం అంతా లక్ష్మీదేవి పల్లి మండలం తాహసిల్దార్ కు తెలిసినప్పటికీ మౌనంగా ఉండడం వెనక పలు అనుమానాలు తావిస్తున్నాయి. రేగళ్ల ఉమ్మడి పంచాయతీలు గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టేదారు పాసుపుస్తకాలు కావాలని గిరిజనులు సైతం కోర్టు మెట్లు ఎక్కారు. ప్రభుత్వంతో కొట్లాడి వారి భూములకు హక్కు కల్పించుకున్నారు. భూమి కొలతల్లో ఎకరం భూమి గ్రామ కంటానికి కేటాయించబడింది. ఆ భూమి ప్రస్తుతం గిరిజనేతరుల కబంధహస్తాలతో ఉంది. కుంట భూమి మూడు నుంచి మూడున్నర లక్షల వరకు విక్రయించినట్లు తెలుస్తుంది.

**పంచాయతీ సెక్రటరే చూసుకోవాలి**

రేగళ్ల ఉమ్మడి పంచాయతీలో పంచాయతీకి చెందిన గ్రామకంఠం సుమారు ఎకరం భూమిని కొందరు ప్రబుద్ధులు గుట్టుచప్పుడు కాకుండా అమ్మేశారు. లక్షల విలువగల ఆ భూమిని ఇతరులకు విక్రయించినట్లు తెలుస్తుంది. ఈ విషయంలో పలుమార్లు పంచాయతీ పెద్ద మనుషులు పంచాయతీ పెట్టి సమస్య పరిష్కారానికి రావాలని ఎన్ని సార్లు ప్రయత్నించినప్పటికీ విఫలమయ్యారని తెలుస్తుంది. రేగళ్ల పంచాయతీ 1/70 అమలులో ఉన్నప్పుడు గిరిజనేతరులు గ్రామ కంఠం భూమిని ఎలా అమ్మారని, దీనిపై సంబంధిత రెవిన్యూ శాఖను ప్రజాజ్యోతి వివరణ కోరగా పంచాయతీకి సంబంధించిన భూమి అయితే ఆ సమస్య సంబంధిత పంచాయతీ సెక్రటరే చర్యలు తీసుకోవాలని అది మా పరిధిలో లేదని రెవిన్యూ శాఖ అధికారులు చెప్పడం విశేషం. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ సూక్ష్మంగా ద`ష్టి సారిస్తే ఆక్రమణకు గురైన గ్రామకంఠం భూమి వెలుగులోకి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# గ్రామాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### అభివృద్ధి సంక్షేమం క్షేత్రస్థాయికి అందాలి... ఎమ్మెల్యే జారే

### మండలంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే

*అశ్వారావు పేట, జనవరి 17, ప్రజాజ్యోతి:*







గ్రామాల అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, సంక్షేమాన్ని క్షేత్రస్థాయిలోని ప్రతి పేద వాడికి అందించడమే ధ్యేయమని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శుక్రవారం మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి ఇందిరమ్మ ఇంటింటి సర్వే పై ప్రజలకు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దిశగా అనేక ప్రజా అనుకూల నిర్ణయాలు తీసుకుంటుందని, ఆర్థికంగా వెసులుబాటు లేకున్నా చిన్న ప్రతి హామీని అమలు చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామన్నారు. క్రీడల వల్ల శారీరిక మానసిక ఉల్లాసంతో పాటు మంచి ప్రతిభ కనబరిచిన వారికి ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. పల్లెల్లో యువత దొరలవాటులకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకొని చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు, మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, పలువురు కాంగ్రెస్ నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*టేకులపల్లి, జనవరి 17, ప్రజాజ్యోతి:*



మండలంలోని పెట్రంచెలక స్టేజి గ్రామానికి చెందిన బానోత్ వెంకటేష్(27) అనే వ్యక్తి పురుగుల మందు తాగి శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భానోత్ వెంకటేష్ గత కొన్నిరోజులగా అనారోగ్యంతో బాధపడుతున్న అతను మనస్థాపానికి గురై గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయానికి గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మ యత్నానికి పాల్పడం జరిగింది. అది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్న అతను శుక్రవారం ఉద యం మరణించినట్టు డాక్టర్లు తెలిపారు. మృతుడి బాబాయ్ అయినా భూక్య శోభన్ బోడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా బోడు ఎస్సై పి. శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వెనకబడ్డ పిల్లల విద్యలో ప్రత్యేక చొరవ చూపాలి

(మొదటి పేజీ తరువాయి...)

పాఠశాలలను ఉదయం విజిట్ చేయాలని, పిల్లల సబ్జెక్టులకు సంబంధించి అంశాలను పరిశీలించాలని, సాయంత్రం విజిట్ సమయంలో స్టడీ అవర్స్. డిన్నర్ చెక్ చేయాలన్నారు. పది విద్యార్థులకు సరఫరా చేసిన స్టడీ మెటీరియల్స్ వినియోగంలో ఉన్నాయా... లేవా చూడాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సరిపడా భోజనం అందుతున్నదీ లేనిదీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో సమయపాలన పాటిస్తున్నారా... లేదా కూడా చూడాలన్నారు. పాఠశాలలకు ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే వాటికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని హెచ్ఎంలకు తెలియచేయాలని స్పెషలాఫీసర్లకు సూచించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ , డీడీ మణెమ్మ, ఖమ్మం డీటీడీవో విజయలక్ష్మి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, స్పెషలాఫీసర్లు, ఏసీఎంవో రమణయ్య, రాములు, ఏటీడీ

## రోడ్డు భద్రత అందరి బాధ్యత...

*భద్రాచలం, జనవరి 17 (ప్రజాజ్యోతి ):*

రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలో ఎంవీఐ వెంకటపుల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా వారోత్సవాల అవగాహన కార్యక్రమం లో ఏఎస్పీ ముఖ్యఅతిధిగా పాల్గొని వాహనదారులకు అవగాహన కల్పించారు. తొలుత బ్రిడ్జి సెంటర్ చెక్ పోస్ట్ వద్ద నుండి చర్లహోండా షోరూమ్ వరకు ,అక్కడినుండి కూనవరం రోడ్ సీఆర్పీఎఫ్ క్యాంపు వరకు , అక్కడి నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా చెక్ పోస్ట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ద్విచక్రవాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. రోడ్డు నిబంధనలు పాటించకపోతే ప్రమాదాలు చోటుచేసుకుంటాయని, ఆ ప్రమాదాల్లో మీతో పాటు కుటుంబం మొత్తం బాధపడాల్సివస్తుందని వాహనదారులు నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, వాహనదారులు వాహనపత్రాలు, లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్స్ రూల్స్ ఖచ్చితంగా పాటించాలని, సిగ్నల్స్ కూడా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సంజీవరెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్సైలు మధుప్రసాద్ ,విజయలక్ష్మి, ట్రాఫిక్ పోలీసులు, పోలీసు, మోటార్ వెహికల్ కార్యాలయ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# అనంతారం ప్రజలకు సాయిరాం హాస్పిటల్ సహకారం

### కిడ్నీ, లివర్ వ్యాధుల సమస్యల గుర్తింపుకు క్యాంప్

*జూలూరుపాడు, జనవరి 17 (ప్రజా జ్యోతి).*

మండల పరిధిలోని అనంతారం గ్రామం గిరిజన గ్రామంతో మమేకమై ఉంది ఉన్నట్టుండి ఒక్కసారిగా ఆ గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధులతో మంచానబారినపడుతున్నారు ఆ ఒక్క గ్రామంలో కిడ్నీ బాధితులు ఎందుకు పెరుగుతున్నారని విషయమై గ్రామస్తుల్లో పలు మూఢనమ్మకాలతో పాటు భయాందోళనలు ఉన్నాయి. ఆ గ్రామంలో సుమారు 50 మంది వరకు కిడ్నీ సంబంధిత వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు కొందరు మంచానికి పరిమితమై చికిత్సలు పొందుతుంటే ఇటీవల వరుసగా వయసుతో తేడా లేకుండా కొందరు మృత్యు వాత పడ్డారు. అయితే ఈ విషయమై గతంలో కలెక్టర్ గారి చొరవతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారి ఆగ్రామాన్ని సందర్శించి హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేసి బ్లడ్ శాంపిల్స్ తో పాటు వాటర్ శాంపిల్స్ సేకరించారు. అయితే ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మూఢనమ్మకాలను పోగొట్టేందుకు సైతం కళాకారులతో అవగాహన కల్పించారు. అయితే వాటర్ శాంపిల్స్ లో మాత్రం ఎలాంటి ఇబ్బందులు లేవనేది తేలింది. అయితే ప్రజల ఆహారపు అలవాట్లు మరియు గ్రామీణ వైద్యుల వైద్యమా? లేక ఎక్కువ రోగ నిరోధక శక్తి మందులు వాడటం? అనే కారణాలపై అన్వేషణ జరుగుతోంది.





**కిడ్నీ వ్యాధుల బాధితులపై స్పందించిన ఖమ్మం సాయిరాం హాస్పిటల్**

అనంతరం గ్రామంలో కిడ్నీ బాధితులకు సంబంధించి మీడియాలో వస్తున్న వార్తలను స్పందించిన ఖమ్మం సాయిరాం హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్. ప్రముఖ గ్యాస్ట్రో, లివరు స్పెషలిస్ట్ సునీల్ జంగాల చైర్మన్ స్వాతి జంగాలలు స్పందించి శుక్రవారం గ్రామంలో క్యాంపును ఏర్పాటు చేయించి ఆ గ్రామస్తుల నుండి రక్తన మూలాలను సేకరిస్తున్నారు క్యాంపులో టెస్టులు నిర్వచిన అనంతరం నాలుగైదు రోజులు తర్వాత వచ్చే స్క్రీనింగ్ టెస్ట్ ల ద్వారా నిర్ధారణలు జరిపి వ్యాధి తీవ్రతను బట్టి మందులను అందిస్తాం అంటున్నారు.

**జంగాల నాగేశ్వరరావు ఫౌండేషన్ చేయూత**

క్యాంపుకు స్పందించిన ప్రజలు క్యాంప్ వద్దకు వచ్చి రక్తనాళాలను ఇస్తున్నారు వారికి కావలసిన పరీక్షలు ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో చేస్తున్నారు స్క్రీనింగ్ టెస్ట్ లు అనంతరం రోగులకు కావాల్సిన మందులను జంగాల నాగేశ్వరరావు ఫౌండేషన్ ద్వారా మందలను వీలైనంతవరకు అందిస్తామని ఆ గ్రామంలో కిడ్నీ లివర్ వ్యాధులకు కారణాలు కనుగొనేందుకు స్క్రీనింగ్ టెస్ట్లను చేయిస్తున్నామని అన్నారు.

**క్యాంపును సందర్శించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**

అనంతరంలో హెల్త్ కంపెనీ జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి సందర్శించి పరిశీలించారు నిర్వాహకులతో మాట్లాడారు గ్రామస్తులు అందరూ టెస్టుల్లో పాల్గొనాలని కిడ్నీ లివర్ సంబంధిత వ్యాధులకు సంబంధించిన కారణాలు తెలుస్తాయని తద్వారా చికిత్సలు అందించేందుకు ఉపయోగపడతాయని గ్రామస్తులకు చెప్పారు ఈ సందర్భంగా క్యాంప్ ఏర్పాటుచేసిన క్యాంపు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం

*ఇల్లందు, జనవరి 17, ప్రజాజ్యోతి:*

ఈ నెల ఇల్లందు మున్సిపల్ పాలకవర్గ పాలన పూర్తి కానున్నందున శుక్రవారం స్థానిక ఫిల్టర్ బెడ్ లో వాటర్ సప్లై కార్మికులు చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావును శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాటర్ సప్లై కార్మికులు మాట్లాడుతూ ప్రస్తుత పాలకవర్గం మున్సిపాలిటీకి ఆస్తులు కూడా పెట్టారని, ఈ ఆస్తుల వల్ల ఇల్లందు మున్సిపాలిటీపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల జీతాలు నెలనెలా అందేలా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపాలిటీలో కార్మికులు బతికున్నంత కాలం ఈ పాలకవర్గాన్ని ఎప్పటికి మరచిపోరని తెలిపారు. అదేవిధంగా తమ వేతనాలను రూ. 15,600 లు ఇవ్వడం, 2011 నుండి 2018 వరకు ఈఎస్ఐ పైసలు కార్మికులు తీసుకునే విధంగా సహకారం అందించారని కొనియాడారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది, అధికారుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమైందన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీగా రాష్ట్రంలో దేశంలో గుర్తింపు వచ్చిందని, ఇల్లందులో నీటి ఎద్దడి లేకుండా రోజు విడిచి రోజు నీళ్లు ఇచ్చేలా సిబ్బంది, కార్మికులు పాలకవర్గం ఒక టీమ్ వర్క్ గా పని చేయడం వల్లనే దేశం, రాష్ట్రంలో గుర్తింపు పొందామని స్పష్టం చేశారు. ఈ ఐదు సంవత్సరాల పదవి కాలంలో రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు ఇల్లందు పట్టణ ప్రజలు పూర్తి సహకారం అందించారని జీవితంలో మర్చిపోలేనిదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్, మున్సిపల్ ఏఈ శంకర్, కార్మికులు ఎండి ఫయాజ్, జి. రాజేష్, దుర్గం మహేష్, భానోత్ రాంజీ, సంజీవ్, సదా, నందు, నరసింహారావు, కృష్ణ, కదారి వెంకటేష్, వీరన్న గురునాథం, రవి, పప్పు ఉపేందర్, శ్యామ్, కొండ ప్రకాష్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఫైనల్ కి చేరిన యూసుఫ్ కప్

### ఆదివారం ఫైనల్లో తలపడనున్న సారపాక, కొత్తగూడెం జట్లు

*బూర్గంపాడు, జనవరి 17 ప్రజా జ్యోతి:*

బూర్గంపాడు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ కప్ ఫైనల్ కు చేరింది. శుక్రవారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ విశేషాలు టోర్నీ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు సోహెల్ పాషా తెలియజేసిన ప్రకారం ఉదయం జరిగిన మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్ లో మని ఎలెవన్ (సారపాక) వర్సెస్ గుంటుపల్లి ఎలెవన్ (సారపాక) జట్లు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన మని ఎలెవన్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 66 పరుగులకి ఆలౌట్ అయింది. 67 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన గుంటుపల్లి ఎలెవన్ సారపాక జట్టు 8.1 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసి ఫైనల్ లో ప్రవేశించింది. బ్యాటింగ్ లో 10 బంతుల్లో 24 పరుగులు చేసిన సాగర్ (గుంటుపల్లి ఎలెవన్ సారపాక) కి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ని నిర్వాహకులు అందజేశారు. మధ్యాహ్నం జరిగిన రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఫరీద్ ఎలెవన్ (కొత్తగూడెం) మరియు చేజింగ్ ఎలెవన్ (పాల్వంచ) జట్లు తలపడగా మొదట బ్యాటింగ్ ప్రారంభించిన ఫరీద్ ఎలెవన్ కొత్తగూడెం జట్టు నిర్ణీత 12 ఓవర్లలకు గాను 11.3 ఓవర్లలో లో 88 పరుగులకి ఆల్ఔట్ అయింది. 89 పరుగుల విజయ లక్ష్యం తో బరిలోకి దిగిన చేజింగ్ ఎలెవన్ పాల్వంచ జట్టు 11.5 ఓవర్లలో 83 పరుగులకి ఆల్ఔట్ అయి ఓటమి చవిచూసింది. 5 పరుగుల తేడాతో విజయం సాధించిన కొత్తగూడెం జట్టు ఫైనల్ లో ప్రవేశించింది. బ్యాటింగ్ లో 54 పరుగులు చేసిన కొత్తగూడెం జట్టు ఆటగాడు పండు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఆర్గనైజర్స్ అందజేశారు. ఆదివారం గుంటుపల్లి ఎలెవన్ సారపాక , ఫరీద్ ఎలెవన్ కొత్తగూడెం జట్ల మధ్య మెగా ఫైనల్ జరగనున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సలహాదారులు సోహైల్ పాషా తెలిపారు.




## పైలెట్ ప్రాజెక్టులో పాప కొల్లు రెవిన్యూ గ్రామం

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం



*జూలూరుపాడు, జనవరి 17 ప్రజా జ్యోతి:*

మండల పరిధిలోని పాపకొల్లు గ్రామాన్ని సర్వే ప్రక్రియ కోసం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ కు పాప కొల్లు రైతులు కృతజ్ఞతలు తెలియజేస్తూ శుక్రవారం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎన్నో ఏండ్లుగా భూములు పట్టాలు లేకపోవడం హక్కులు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి గ్రామాన్ని సర్వే ప్రక్రియలో భాగంగా ఎంపిక చేయడం సంతోషకర విషయమని అన్నారు. ఈ ప్రక్రియ ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యారు.


## మూడు చోట్ల చోరీ

### –లైట్లు, వైరు, స్విచ్ బోర్డులు, గ్యాస్ సిలిండర్ల చోరీ

### –ప్రాథమిక పాఠశాలలోనూ సామాగ్రి చోరి




*ఇల్లెందు, జనవరి 17, ప్రజాజ్యోతి:*



మండలంలోని బుజ్జాయిగూడెం పంచాయతీ కార్యాలయంలో దొంగలు చోరీలకు పాల్పడిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పంచాయతీ కార్యాలయం ప్రక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలోనూ చోరి చేశారు. పంచాయతీ కార్యాలయంలో సుమారుగా 30కి పైగా లైట్లు, వైరు, అదేవిదంగా పాఠశాలలో గ్యాస్ సిలిండర్లు, స్టవ్ దొంగలించారు. పాఠశాలలోని బీరువాను పగలగొట్టి స్టేషనరీ సామాన్లు సైతం చోరీ చేశారు. అంతేకాకుండా ప్రైమరీ హెల్త్ సెంటర్ లోను విద్యుత్ మోటార్ ను దొంగలించేందుకు ప్రయత్నించారు. చోరీ జరిగిన సామాగ్రి విలువ సుమారుగా రూ. లక్ష ఉంటుందని పంచాయతీ సెక్రెటరీ పాషా తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్నారు.

## ఐఎన్టియుసి సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గా నాగేశ్వరరావు

*ఇల్లందు, జనవరి 17, ప్రజాజ్యోతి:*



సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గా భూక్యా నాగేశ్వరరావును శుక్రవారం ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ నియమించారు. ఈ సందర్భంగా భూక్యా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఐఎన్టియుసి యూనియన్ బలోపేతం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి ఇచ్చిన ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు డా. డి. సంజీవ రెడ్డి, సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ యంపి పోరిక బలరాం నాయక్, ఐఎన్టియుసి ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానం



**ఆళ్ళపల్లి. జనవరి 17. ప్రజాజ్యోతి**

సంక్రాంతి సందర్భంగా ఆళ్లపల్లి యూత్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ శుక్రవారంతో ముగిసింది. టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు స్థానిక ఎస్సై రతీష్, వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు,అబ్బు నాగేశ్వరరావు, అనుమోల వెంకటేశ్వరరావు, బూరుగడ్డ రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు. రామ నరసయ్యలు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఆళ్ళపల్లి ఈగల్స్ జట్టు బహుమతిగా మనీ 20,000,రూపాయలు తో పాటు ఫీల్డ్ గెలుచుకున్నారు, ద్వితీయ బహుమతి ఆళ్ళపల్లి ఏ టీమ్ 10000 రూపాయలు. ఫీల్డ్ గెలుచుకున్నారు. మొదటి బహుమతి బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ స్పాన్సర్ చేశారు. ద్వితీయ బహుమతి. ఆళ్ళపల్లి వ్యాపారస్తులు స్పాన్సర్ చేశారని మేనేజ్మెంట్ కమిటీ తెలిపారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులు ఆళ్ళపల్లిలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మిరియాల చింటూ, నిట్టప్రవీణ్, సత్తార్, నరేష్, నయీమ్, సంతోష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో 1.150 కిలోల గంజాయి పట్టివేత



**భద్రాచలం, జనవరి 17 (ప్రజాజ్యోతి ):**

వాహన తనిఖీల్లో 1.150 కిలోల గంజాయి పట్టుకున్నట్లు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. జిల్లా డిప్యూటీ కమీషనర్ జనార్ధనరెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ గణేష్, సూపరింటెండెంట్ తిరుపతిల ఆదేశాల మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ శ్రీనివాస్ సిబ్బందితో కూనవరం రోడ్ ఆర్టీఏ కార్యాలయం వద్ద వాహన తనిఖీలు చేపడుతుండగా ఏపీకి చెందిన మల్లె శివ, శీలం మోహన్ కృష్ణలు సీలేరు నుంచి ఎండుగంజాయిని తెచ్చి భద్రాచలం మీదుగా గుంటూరుకు తరలిస్తున్నారని, అందిన సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకోగా 1.150 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయితో పాటు బజాజ్ పల్సర్ బైక్, సెల్ఫోన్ స్వాధీనం చేసుకుని వారిని ఎక్సైజ్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుళ్లు సుధీర్, హరీష్, వెంకట్, విజయ్, హనుమంతరావు, ఉపేందర్లు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న దేవనాథ రామానుజ జీయర్ స్వామి

**భద్రాచలం, జనవరి 17( ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని శుక్రవారం శ్రీత్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి దర్శించుకున్నారు. తొలుత స్వామిజీకి ఆలయ అర్చకులు, ఉద్యోగులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జీయర్ స్వామి ధ్వజస్తంభం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు చేయగా ఆయనకు తీర్ధప్రసాదాలు, శేషవస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలైన శ్రీలక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ విశిష్టతను అర్చకులు తెలిపారు అనంతరం చిత్రకూట మండపంలో భక్తులకు ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఆలయ సూపరింటెండెంట్ కత్తి శ్రీను, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# జనాదరణ పొందుతున్న ప్రజాజ్యోతి పత్రిక

### క్యాలెండర్ ఆవిష్కరణలో భద్రాచలం ఎమ్మెల్యే,ఏఎస్పి, ఆర్డీవో








**భద్రాచలం, జనవరి 17 (ప్రజాజ్యోతి ):**

జనాదరణ పొందుతున్న పత్రికలలో ప్రజాజ్యోతి పత్రిక ముందు వరసలో ఉందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ,భద్రాచలం ఆర్డీఓ దామోదర్ రావు లు అన్నారు. శుక్రవారం వారు వారి కార్యాలయాలలో ప్రజాజ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాజ్యోతి పత్రిక ముందు ఉందని వారు అన్నారు. విశ్వసనీయ సమాచారం పత్రిక రూపంలో తెలియపర్చి సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తున్న ప్రజాజ్యోతి పత్రిక యాజమాన్యం కు, విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. పత్రికలు అంటే ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ ప్రజాజ్యోతి పత్రిక ఇంచార్జ్ రంజిత్ నాయక్ భూక్యా , టౌన్ రిపోర్టర్ కొండపల్లి నవీన్ లు పాల్గొన్నారు.

## పకడ్బందీగా సర్వే చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్

**బూర్గంపాడు, జనవరి 17 ప్రజా జ్యోతి:**



ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన ఖచ్చితమైన ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం బూర్గంపాడు మండలం సోంపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అసలు చేసేందుకు నిర్ణయించిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలుకు సంబందించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం ఆహర్నిశలు కృషి చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. పథకాల అమలు కోసం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి, డేటా ఎంట్రీ ఈ నెల 21 నుంచి 25 వరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్దిదారుడికి పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారులు పూర్తి వివరాలను నమోదు చేయాలని, నూతన కార్డుల కొరకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలని తెలిపారు. భూమిలేని నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజుల పాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఏవో శంకర్, ఆర్ఐ నరసింహారావు, ఏఈఓ నాగ వైష్ణవి, పంచాయతీ సెక్రటరీలు బాలయ్య, వెంకటేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

**భద్రాచలం, జనవరి 17 (ప్రజాజ్యోతి ):**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

### గ్రామాలలో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

**టేకులపల్లి, జనవరి 17, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని సిపిఐ ఎంఎల్ఏ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు భూక్య అర్జ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బద్దుతండ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రదర్శన నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలలో గెలవడం కోసం అనేక వాగ్దానాల, వరాలను ఇచ్చిన కాంగ్రెస్ ఈ రోజు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యపు ధోరణిగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. అలాగే వితంతువులకు, వికలాంగులకు, మహిళలకు ఇస్తామన్నా హామీలు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు, అదేవిధంగా రైతు భరోసా, రైతు రుణమాఫీ ఇంకా తదితర హామీలను అమలు చేయడంలో తాత్సారం చేస్తూ ప్రజల వ్యతిరేకతను మూట కట్టుకుంటుందని వారు ఆరోపించారు. తక్షణమే రైతు భరోసా, రుణమాఫీ మిగతా గ్యారెంటీల అమలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు . ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిర్వహించే ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ టేకులపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు గుగులోతు రామచందర్, ఎట్టి. నరసింహారావు ,బాలు ,మన్సింగ్ ,పడిత. హరీష్, దివాకర్ ,మున్నా తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కేన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాలు నిర్వహిస్తాం

**–ఐఆర్ఎస్ఎస్**

*భద్రాచలం టౌన్, జనవరి 17(ప్రజాజ్యోతి )*



రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కేన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాలు నిర్వహిస్తాం అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ జనరల్ సెక్రటరీ ఎ.శ్రీరాములు అన్నారు. శుక్రవారం ఆయన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎ వారి సహకారంతో మారుతి అయన నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో కంటి ఆపరరేషన్లు చేయించుకున్న 903 మందికి ముఖ్య అతిధిగా పాల్గొని కళ్ళజోళ్ళ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం చేపట్టిన స్వచ్ఛంద సంస్థల సేవలను ప్రశంసిస్తూ, మారుమూల పేద గిరిజన ప్రాంతమైనటువంటి భద్రాచలంలో కేన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రత్యేక వైద్యశిబిరాలు భద్రాచలం ఐఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపడతామని, అదే విధంగా ఐఆర్ఎస్ఎస్ రక్తనిధి కేంద్రానికి కావలసిన ఆధునిక పరికరాలు అందజేయుటకు చర్యలు చేపడతామని శ్రీరాములు తెలిపినారు. అనంతరం మోటార్ వెహికిల్ ఇన్స్ స్పెక్టర్ యస్.వెంకటపుల్లయ్య, మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిస్ట్రిక్ కో ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ డా. ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి.రాహుల్ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఈ కార్యక్రమమును నిర్వహించినారని వారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఇప్పటివరకు 1200 మందికి కంటి అద్దాలు అందించేందుకు ఎంపిక చేయడం జరిగిందిని, 900 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో లయన్.జి. రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు, జి.సంజీవరావు, రొటేరియన్ కె. అబ్రహం, జి. సుధాకర్రావు, డా.ఆర్.నారాయణ, గోళ్ళ భూపతి రావు, లయన్ పి. సీతారామిరెడ్డి, మారుతి కళాళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

*ములకలపల్లి, జనవరి 17, ప్రజాజ్యోతి:*



మండల కేంద్రంలోని ములకలపల్లి లోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పోతుగంటి క్రాంతి తో పాటు పాత్రికేయుల చేతుల మీదుగా ప్రజజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు అధికారులకు వారధిగా ఉంటూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు పువ్వాల శ్రీనివాసరావు, కార్యదర్శి బజ్జురి ఈశ్వర్, సభ్యులు ముదిగొండ శ్రీనివాస్, బండారి శివ, సాగర్, రాము, సురేష్, సునీల్, యాదగిరి, రమాచారి, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# పెరటి కోళ్ళకు వ్యాధినిరోధక టీకాలు వేయించాలి

**జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి పురేందర్**

*ములకలపల్లి, జనవరి 17, ప్రజాజ్యోతి:*



పెరటి కోళ్ల పెంపకందారులు తప్పకుండా వ్యాధినిరోక టీకాలు వేయించాలని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి బి పురేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని ఆకస్మతి తనిఖీ నిర్వహించారు. ఇటీవల మండలంలో పెరటి కోళ్ళు మరణాలు అధికంగా ఉండటంతో మండలానికి చెందిన ఓ రైతుకు చెందిన ఓ కోడిని స్థానిక పశు వైద్యాధికారి పి రామ కృష్ణతో పోస్టుమార్టం చేయించి వ్యాధి లక్షణాలు గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ క్యాస్ట్ డిసిస్ ఆర్డీ రోగం తో కోళ్ల మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. వ్యాధి సోకిన కోళ్లు శ్వాస వ్యవస్థ లో ఇబ్బంది, పచ్చగా పారటం, నరాల పక్షవాతానికి గురై మరణిస్తాయని తెలిపారు. పెరటి కోళ్ల పెంపకందారులు తప్పకుండా చిన్న పిల్లలకు ఎఫ్ బి పెద్ద వాటికి ఆర్డీ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వ్యాక్సిన్ తెప్పించే ప్రయత్నం చేస్తున్నామని, అప్పటి వరకు రైతులు వైద్యాధికారి సలహా మేరకు ప్రవేటు నుంచి కొనుగోలు చేసి వ్యాక్సిన్ చేయించాలని సూచించారు.

# జాతీయ స్థాయి సైన్స్ స్పేర్ కు ఎంపికైన ప్రణీత్ కి సన్మానం

*ములకలపల్లి, జనవరి 17, ప్రజాజ్యోతి:*

మండల పరిధిలోని జగన్నాధపురం కు చెందిన సీనియర్ పాత్రికేయుడు ఇనుకుర్తి రామాచారి కుమారుడు ప్రణీత్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతూ ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ లో మొదటి స్థానంలో నిలిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ఈ మేరకు స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం ప్రణీత్ ను శాలువతో సన్మానించారు. రానున్న రోజుల్లో ప్రణీత్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జీవితంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు పువ్వాల శ్రీనివాసరావు, కార్యదర్శి బజ్జురి ఈశ్వర్, సభ్యులు ముదిగొండ శ్రీనివాస్, బండారి శివ, సాగర్, రాము, సురేష్, సునీల్, యాదగిరి, రమాచారి, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ గ్రామాలలో బలోపేతానికై సమావేశాలు



*టేకులపల్లి, జనవరి 17:*

గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్. శుక్రవారం టేకులపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాదౌడ్, జిల్లా నాయకులు లక్కినేని సురేందర్రావులతో కలిసి మండలంలో రాంపురం, కొత్తతండా (పి), తావుర్యతండా, తడికలపూడి, కోక్య తండా, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, సులానగర్, మద్రాస్ తండా, బిల్లుడు తండా గ్రామ పంచాయితీలలో విస్తృతంగా పర్యటించి బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాలలో కార్యకర్తలతో మాట్లాడుతూ గ్రామాలలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి వాటిలో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. అలాగే గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ గ్రామాలలో చేసిన అభివృద్ధిని తెలిపి బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు క్రుషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, మండల నాయకులు బానోత్ కిషన్ నాయక్, భూక్య రమేష్. భూక్య పాపానాయక్, బర్నవత్ శివ క్రిష, బానోత్ రవి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ నృసింహ దీక్ష ప్రారంభం

*భద్రాచలం టౌన్, జనవరి 17(ప్రజాజ్యోతి )*



కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్ష నారసింహ సాలగ్రామ అశ్రమంలో అశ్వమేదాది యాగముతో సమానమైన శ్రీనృసింహ దీక్ష శనివారం నుండి ప్రారంభం అయితుందని ఆశ్రమ నిర్వాహకులు శ్రీమన్ శ్రీ డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి తెలియజేశారు. శనివారం ఉదయం ఏడు గంటలకు మహాసుదర్శన నారసింహ హోమం తో శ్రీ నృసింహ దీక్ష ప్రారంభమవుతుందని, 32 రోజుల కాలం పాటు అత్యంత నియమనిష్టలతో నృసింహ మహామంత్ర పారాయణ చేస్తూ దీక్ష కొనసాగుతుందని, దీక్ష అనంతరం తొమ్మిది లక్షల సార్లు నృసింహ మహా మంత్రంతో కల్పవృక్ష నారసింహ స్వామి సన్నిధి లో అత్యంత వైభవంగా నృసింహ యాగం నిర్వహించుకొని అహోబిల క్షేత్రానికి గరుడ ముడితో దీక్ష విరమణ ప్రయాణం సాగుతుందని తెలిపారు. 32 రోజులు కూడాలో దీక్షాపరులకు ప్రతినిత్యం అన్న ప్రసాదము, అల్పాహారాన్ని కూడా శ్రీ నృసింహ సేవా వాహిని ద్వారా ఇవ్వడం జరుగుతుంది కృష్ణచైతన్య తెలియజేశారు.

## మున్సిపల్ కమిషనర్ వాహనానికి తప్పిన పెను ప్రమాదం

**–లారీ బ్రేక్స్ ఫెయిల్ అవ్వడంతో డికొన్న వైనం**

**–స్వల్పంగా ధ్వంసమైన కారు**

*ఇల్లందు, జనవరి 17, ప్రజాజ్యోతి:*




ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ కు శుక్రవారం రాత్రి పెను ప్రమాదం తప్పింది. ఇల్లందు నుండి కొత్తగూడెంకు కారులో వెళ్తుండగా టేకులపల్లి మండలం 9వ మైల్ తండా వద్ద లారీ బ్రేకులు ఫెయిల్ కావడంతో ఒక్కసారిగా కమిషనర్ కారును ఢీకొంది. ఈ ఘటనలో కమిషనర్ కు ఇలాంటి ప్రమాదం జరగలేదని, కేవలం కారు కొంతమేర ధ్వంసమైంది. ఈ ఘటనలో మున్సిపల్ కమిషనర్ కు ఎలాంటి ప్రమాదం జరగలేదని సమాచారం. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను, రేషన్ కార్డుల సర్వేను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



**టేకులపల్లి, జనవరి 17, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం నందు గొల్లపల్లి, సులానగర్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, కోయగూడెం, టేకులపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డుల లబ్ధిదారుల ఎంపికపై జరుగుతున్న సర్వే తీరును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) / జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన పరిశీలించినారు. కోయగుడెం గ్రామం నందు రైతు పకీర మునగతోట ను పరిశీలించినారు, సులానగర్, ముత్యాలపాడు x రోడ్డు గ్రామాల నర్సరీలను పరిశీలించినారు. అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు అధికారులకు పలు సూచనలు చేసినారు. టేకులపల్లి మండల పరిషత్ ఉపాధి హామీ కార్యాలయాన్ని పరిశీలించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రావు, ఏపీవో కాల్ అంగి శ్రీనివాసరావు, ఉపాధి హామీ సిబ్బంది తిరుపతయ్య, భీముడు, స్వప్న, బాలాజీ, ధనలక్ష్మి, లకన్ , సాగర్, సరిత, కార్యదర్శులు సిద్ధాంత చిట్టి, పవిత్ర, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక చేయాలి.**

**సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్**




**ములకలపల్లి, జనవరి 17, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఎంపిక పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా జరగాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక లో జాబ్ కార్డులు, రేషన్ కార్డులు వంటి ఇతర ఆధారాలు ద్వారా ఎంపిక సరైనది కాదని అన్నారు. నిరు పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయినప్పటికి గ్రామపంచాయతీలకు బడ్జెట్ కేటాయించకపోవడంతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి అమడ దూరంలో ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రామీణ ప్రాంతాల్లో అనేక సంవత్సరాలుగా మూలుగుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, మండలంలో ఉన్న ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరీ నాగేశ్వరరావు, మాలోతు రావుజా, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, పాల్గొన్నారు.




# కార్పోరేట్ ఆదేశాలు... బేఖాతర్...

**కొత్తగూడెం సింగరేణి, జనవరి 17 ప్రజాజ్యోతి:** సింగరేణి కార్పోరేట్ కార్యాలయ ఆదేశాలను కిందిస్థాయి అధికారులు బేఖాతర్ చేస్తున్నారు. సంస్థ విధి విధానాలు అధికారిక బదిలీలు ఇతర వ్యవహారాలందు కార్పోరేట్ కార్యాలయం నుండే నిర్వహించబడతాయి. ఆయా విధానాలకు సంబంధించిన పూర్తి స్థాయి వ్యవహారం అంతా వాటి సంబంధిత అధికారుల నుండి డైరెక్టర్, డైరెక్టర్ పా స్థాయిలో నిర్ణయాలు తీసుకుంటారు. అయితే వాటిని మిగిలిన అధికారులు తూచా తప్పకుండా పాటించాల్సి ఉంటుంది. కాని గత కొంతకాలంగా సింగరేణిలో అధికారిక ఆదేశాలు నిర్వీర్యం అవుతున్నాయి. సి ఎండి నుండి డైరెక్టర్ స్థాయి అధికారుల నిర్ణయాలను సైతం జిఎం స్థాయి అధికారులు పెడచెవిన పెడుతున్నారు. దీంతో సంస్థ ప్రతిష్ట అబాసుపాలు అవుతుంది. గతంలో యాజమాన్యం నిర్ణయాలను వ్యతిరేకిస్తూ మణుగూరు జిఎం చేసిన తిరుగుబాటు సంచలనం సృష్టించింది. ఇప్పటికీ ఆ సంఘటన అందిరినీ నిర్ఘాంత పోయేలా చేస్తుంది. అయితే అదే తరహాలో కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారు. కార్మికుల వెసులు బాటు బొగ్గు ఉత్పత్తికై యాజమాన్యం చేసిన కొన్ని బదిలీలను ఆయా ఏరియాల్లోని జిఎం, హెచ్ ఓడి స్థాయి అధికారులు అడ్డుకున్నట్లు తెలుస్తుంది. సంస్థ వృద్ధి , ఉత్పత్తి, యాజమాన్య ఆదేశాల అంశాలను గాలికొదిలేసి తమ వ్యక్తిగత వ్యవహారాలకే కొందరు పెద్దపీట వేస్తున్నారు. అయితే ఇందులో ప్రధానంగా గతంలో యాజమాన్యం నిర్ణయాలను విభేదించిన మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామ్ చందర్ తిరిగి ఇలాంటి దోరణికి తెరలేపుతున్నట్లు తెలుస్తుంది. ఉత్పత్తి అంశాలు , కార్మికుల వ్యక్తిగత సమస్యలను పరిగణనలోకి తీసుకుని గత నెలలో యాజమాన్యం కొన్నిబదిలీలను చేసింది. అయితే ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఈ అధికారి వ్యవహరించాల్సి ఉన్నా ఈ బదిలీలను అడ్డుకుని కార్మికులను ఇబ్బందికి గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. తనకు నచ్చిన కొందరినే రిలీవ్ చేసి మిగిలిన కార్మికుల పట్ల కాలయాపన చేస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి ఒకసారి కార్పోరేట్ స్థాయి అధికారుల నుండి ఆదేశాలు వెలువడిన తరువాత సంబంధిత అధికారులు తూచా పాటించాల్సిందే. అందులోనూ ఈ బదిలీల అంశంలో ఖచ్చితమైన గడువు తేది ఉంటుంది. ఆ సమయంలోపు సంబంధిత ఉద్యోగి బదిలీ అవ్వకపోతే స్యాప్ లో సాంకేతిక సమస్యలు ఏర్పడి మస్టర్లు కోల్పోవాల్సి ఉంటుంది. అయితే ప్రతీ సారి యాజమాన్య ఆదేశాలను ఉల్లంఘిస్తున్న ఈ అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పట్ల పలువురు సంఘ నాయకులు , కార్మికులు అభ్యంతరాలు తెలుపుతున్నారు. హెచ్ ఎం ఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ మాత్రం ఈ సంఘటనపై సామాజిక మాద్యమాలలో తీవ్రంగా ఖండిస్తున్నారు.